# బస్సులు రావు.. తిప్పలు తీరవు

- ఆలేరు బస్టాండ్‌లోకి రాని అన్ని బస్సులు
- బైపాస్ మీదుగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్, డీలక్స్‌లు
- బస్టాండ్‌లోకి వచ్చేది పల్లె వెలుగు బస్సులే..
- దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**ఆలేరురూరల్ :** నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులోని ఆర్టీసీ బస్టాండ్‌లోకి అన్ని బస్సులు రావడం లేదు. కేవలం పల్లె వెలుగు బస్సులు మాత్రమే బస్టాండ్‌లోకి వచ్చి వెళ్తున్నాయి. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు బస్టాండ్‌లోకి రాకుండా బైపాస్ మీదుగా వెళ్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పల్లె వెలుగు బస్సులు సైతం బస్టాండ్‌లోకి రాకుండా వెళ్తుండడంతో బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉప్పల్, సికింద్రాబాద్, జనగాం, వరంగల్ వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణించే ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ఆలేరు బస్ స్టేషన్‌కు రాకపోగా ఉప్పల్,


ఆలేరు ప్రయాణ ప్రాంగణంలో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

వరంగల్, హన్మకొండ డిపోల నుంచి వచ్చే బస్సులు ఆలేరు ప్రయాణికులను ఎక్కించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆలేరు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న, ఇతర ప్రాంతాల నుంచి ఆలేరుకు రావాలన్నా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలు ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. గత్యంతరం లేక ప్రైవే ట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. పేరుకే నియోజకవర్గ కేంద్రమని, ఇక్కడి బస్టాండ్‌కు కేవలం పల్లె వెలుగు బస్సులే వస్తాయని, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు


వరంగల్ ఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నాయకులు (ఫైల్)

రావని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

**అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకోలు..**

ఆలేరు బస్టాండ్‌లోకి అన్నిబస్సులు రావాలని డిమాండ్ చేస్తూ పలుమార్లు అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిర్వహించారు. ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని రకాల బస్సులు ఆలేరు మండల కేంద్రంలోని బస్టాండ్ వచ్చి వెళ్లే విధంగా చర్య తీసుకోవాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

### అన్ని బస్సులు బస్టాండ్‌కు రావాలి



“ఆలేరులోని ఆర్టీసీ బస్టాండ్‌లోకి ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు రావడం లేదు. బైపాస్ మీదుగా బస్సులు వెళ్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. అన్నిబస్సులు బస్టాండ్‌లోకి వచ్చే విధంగా చూడాలి. ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలి.

– వీరేశం, అఖిలపక్షం కన్వీనర్

### ఇబ్బందులు పడుతున్నాం



“ఆలేరునుంచి హన్మకొండకు వెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చాను. గంట అవుతున్న ఒక్క బస్సు రాలేదు. హైదరాబాద్ నుంచి నేరుగా జనగాం, వరంగల్ హైవే వైపు వెళ్తున్నాయి. అధికారులు బస్సులు పెంచి సమస్యను తీర్చాలి. అన్ని బస్సులు ఆలేరులో ఆపే విధంగా చూడాలని కోరుతున్నాం.

–గూడూరి నరసింహ, ప్రయాణికుడు

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**భూదాన్‌పోచంపల్లి :** వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రమణి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సబ్‌కీ యోజన-సబ్‌కా వికాస్ 15వ ఆర్థిక సంఘం 2025-26 సంవత్సరానికి నిధులకు సంబంధించి మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలు, తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై చర్చించి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ దీన్‌దయాల్, ఏఈ సాయినాథ్, మండల వ్యవసాయాధికారిణి శైలజ, ఎంపీఓ మాజిద్, సూపరింటెండెంట్ యాపాల సత్యనారాయణరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అపర్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రమణి, ఎంపీడీఓ భాస్కర్

## మహా సభలను జయప్రదం చేయాలి

**భూదాన్‌పోచంపల్లి :** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న అఖిలభారత పద్మశాలి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ పద్మశాలి ప్రాంత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తడక రమేశ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని పద్మశాలీల ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ప్రధానకార్యదర్శి భారత బాలరత్నం, ఉపాధ్యక్షుడు బోగ నర్సింహ, అంకం మురళి, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, కర్నాటి అంజమ్మ, రుద్ర సూర్యప్రకాశ్, కటకం శ్యామ్, రాజారమేశ్, పాండు, మెరుగు యతీనందం, యాదగిరి, బలరాం, గంజి అంజయ్య, వేశాల మురళి, గణేశ్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న చేనేత సంఘం నాయకులు

## క్లుప్తంగా

### స్టూడెంట్ మిత్ర పుస్తకం ఆవిష్కరణ


స్టూడెంట్ మిత్ర పుస్తకాలను అందజేస్తున్న ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి :** మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పట్టణానికి చెందిన ఆర్ఎస్‌కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూపొందించిన స్టూడెంట్ మిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పూర్తయిన తర్వాత భవిష్యత్‌లో ఏమి చేయాలనే విషయాలను పుస్తకం రూపంలో పొందుపర్చినట్లు తెలిపారు. స్టూడెంట మిత్ర పుస్తకాలను విద్యార్థులు స్వదినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగారాజన్, అమ్మ ఆదర్శ కమిటి పాఠశాల చైర్మన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### వాటర్‌ప్లాంట్ ప్రారంభం


వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ప్రభాకర్ రెడ్డి

**అడ్డగూడూరు :** మండల పరిధిలోని చొల్లరామారం గ్రామంలో గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. వాటర్ ప్లాంట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి. పీఏసీఎస్ డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు తోట భాస్కర్‌రెడ్డి, మందుల కిరణ్, కొమ్మిడి కృష్ణారెడ్డి, రాజు, శ్రీనివాస్, తోటనర్సిరెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ

**రామన్నపేట :** సిరిపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్‌గా అప్పం రామేశ్వరం గురువారం బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యుల సహకారంతో సొసైటీకి పూర్వవైభవం తీసుకొస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు రాపోలు లక్ష్మమ్మ, కార్యదర్శి జెల్ల లక్ష్మీనారాయణ, కోశాధికారి ఏలె నరసింహ డైరెక్టర్లు గుండు రాజు, రాపోలు పాపయ్య, రాపోలు రమేష్, సంగిశెట్టి వెంకటమ్మ, మాజీఎంపీటీసీలు రాపోలు నర్సింహ, పున్న వెంకటేశం, గోశిక చక్రపాణి, రాపోలు స్వామి, పున్న రామలక్ష్మయ్య, పున్న వెంకటేశం, అప్పం శ్రీనివాస్, విశ్వనాదం, రామలింగం, వేణు భిక్షపతి పాల్గొన్నారు.

### డీసీసీబీ చైర్మన్‌కు సన్మానం

**మోత్కూరు :** నల్లగొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని గురువారం మోత్కూరు రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. రైతులకు కొత్త పంట రుణాల మంజూరుకు మార్చి – 2025లో కేటాయింపులు చేయాలని కోరారు. పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మార్టిగేజ్ లోన్స్ మంజూరు చేయాలన్నారు.

**నూతన అధ్యక్షుడికి..**

**ఆలేరురూరల్ :** పట్టణంలోని సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మోరిగాడి మల్లేశంగౌడ్‌ను గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, దడిగె రమేష్, ఆలేటి అజయ్, రాజు, బాసాని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న ట్రాక్టర్ యూనియన్ నాయకులు

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రానికి చెందిన నల్ల రవి ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని గురువారం శ్రీ రామలింగేశ్వర ట్రాక్టర్స్ యూనియన్ నాయకరులు పరామర్శించారు. యూనియన్ తరఫున రూ.33,600 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూ నియన్ అధ్యక్షులు పురుగుల మల్లయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, స్వామి, నర్సయ్య, ఎడ్ల శ్రీను, అవిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు గుర్రం లింగస్వామి ఇటీవల మృతి చెందాడు. గురువారం అతడి బాల్య స్నేహితులు రూ. 11వేలు, క్వింటా బియ్యాన్ని లింగస్వామి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బాల్య స్నేహితులు ఎర్ర విఠల్‌రెడ్డి, సోలిపురం నర్సింహారెడ్డి, పీసరి శ్రీనువాసరెడ్డి, ఏలే శ్రీనివాస్, ఎండీ అబ్దుల్, కట్టా రమేష్, గుర్రం సంతోష్, సాయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా కల్యాణ మహోత్సవం


భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి తిరు కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కల్యాణ వేడుకలో సినీ నటి అంజలి, హాస్యనటుడు శ్రీనివాస్‌రెడ్డి, సివిల్‌సప్లై జిల్లా అధికారిణి వనజాత, డీటీ బాలమణి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, సూపరింటెండెంట్ యాపాల సత్యనారాయణరెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాక నర్సింహ, చంద్రశేఖర్, పాండురంగారెడ్డి, మధు, లింగస్వామి, కోట భూపాల్‌రెడ్డి, ఐలయ్య, వేణుగోపాలచారి, నవీన్, లింగస్వామి, దిలీప్, చంద్రారెడ్డి, వెంకటేశ్, పురుషోత్తంరెడ్డి, లత, చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పారిజాత పాల్గొన్నారు.

## నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**రామన్నపేట :** నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. నర్సరీల నిర్వహణపై గురువారం జనంపల్లిలో నర్సరీ వద్ద ఉపాధిహామీ సాంకేతిక సహాయకులు, కార్యదర్శులు, వనసేవకులకు శిక్షణ నిర్వహిం చారు. మొక్కల పెరుగుదలకు వాడే నాణ్య మైన మట్టి రకాలు, విత్తనాలు, నీరు పెట్టడం, కలుపుతీయడం, ప్రైమరీ బెడ్స్‌ను ఏర్పాటు చేయడం, జీవామృతం తయారీపై అవగాహన కల్పించారు. నర్సరీలో మొక్క బలంగా పెరిగితే నాటిన తరువాత బాగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాజ్యానాయక్, బీట్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీఓ రావు ఫ్అలీ, ఏపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబరాలు


భువనగిరి : స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

**భువనగిరి :** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు గురువారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం ఆధ్వర్యంలో జరిగి ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, చందా మహేందర్ గు ప్తా, లక్ష్మీనారాయణ, కోటేష్, సంతోష్, శ్రీశైలం, కృష్ణచారి, సతీష్, మహమూద్, నర్సింగ్‌రావు, భరత్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు గురువారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్య, రిక్కల సుధాకర్‌రెడ్డి, వెంకటేశం, కట్ట కృష్ణ, అయిలయ్య, లింగారెడ్డి, ధనుంయ్య, బాతరాజు గణేష్, లింగస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

**మోత్కూరు :** ఉమ్మడి నిజామాబాద్- ఆదిలాబాద్ – మెదక్ – కరీంనగర్ ఉపాధ్యాయ , పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు గురువారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, సోమయ్య, చేకూరి మల్లేష్, ప్రకాష్, ఎం.బ్రహ్మచారి, లింగాల శ్యామ్‌సుందర్‌రెడ్డి, దశరథ, మధు, సోమేష్‌చారి, శివ, రమణ, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## చెరువులు, కుంటలు నింపాలి


పిలాయిపల్లి కాల్వను పరిశీలిస్తున్న నాయకులు

**చౌటుప్పల్ రూరల్:** పిలాయిపల్లి కాల్వ ద్వారా మండలంలోని చెరువులు, కుంటలను నింపాలని ద సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మందోళ్లగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం గ్రామీణ పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. పిలాయిపల్లి కాల్వ ద్వారా నింపే చెరువులు, కుంటల కాల్వలను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడతూ పిలాయిపల్లి కాల్వ ద్వారా వస్తున్న మూసీ జలాలను గ్రామాల్లోని గోలుసుకట్టు చెరువులకు మళ్లించాలని అన్నారు. కుంటలు, చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కొండె శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు చెన్నబోయిన వెంకటేశం, సప్పిడి రాఘవరెడ్డి, శేఖర్, సప్పిడి లక్ష్మారెడ్డి, శంకరయ్య, న ర్సిరెడ్డి, కుమారస్వామి, పోచంపల్లి నర్సిరెడ్డి, యాట వెంకటేశం, దశరథరెడ్డి, కిషన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో రెండు ఇళ్లలో చోరీ

**భువనగిరిటౌన్:** భువనగిరి పట్టణంలో గురువారం మధ్యాహ్నం ఇద్దరు అన్నదమ్ముల ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక సీతానగర్‌లో కలకొండ రాము, కలకొండ రాజు సోదరులు ఒకే ప్రహరీలో వేర్వేరు ఇళ్లలో నివసిస్తున్నారు. గురువారం ఇరువురు తమ తమ ఉద్యోగాలకు వెళ్లగా వారి కుటుంబ సభ్యులు పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం వచ్చేసరికి గేటు రెండు ఇళ్ల తలుపులు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలు తెరిచి ఉండడంతో పాటు వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. దీంతో చోరీ జరిగినట్లు నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పట్టణ ఇన్‌స్పెక్టర్ కె. సురేష్ కుమార్, ఎస్ఐలు, క్లూస్ టీం ఘటనా స్థలానికి చేరకుని ఆధారాలు సేకరించారు. రెండు ఇళ్లలో కలిపి కిలోన్నర వెండి ఆభరణాలు, రెండు తులాల బంగారు ఆభరణాలు, రూ.40వేల నగదు చోరీ అయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువును తెచ్చింది

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**గుండాల :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరువును తెచ్చిందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండిన పొలాలను పరిశీలించడానికి స్థానిక ఎమ్మెల్యేకు తీరిక దొరకడం లేదని ఆరోపించారు. కాళేశ్వరంలో నీరు ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయడం లేదన్నారు. కేసీఆర్‌కు పేరొస్తుందనే కాళేశ్వరం నీటిని విడుదల చేయడం లేదన్నారు. లో ఓల్టేజీ సమస్యతో మోటార్లు, స్టార్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎండిన పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.డీ ఖలీల్, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, ప్రమోద్, చందు, నాగరాజు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

## ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ


యాదగిరిగుట్ట : ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**యాదగిరిగుట్ట:** పట్టణంలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిని ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతులు ఏ విధంగా ఉన్నాయని పరీక్ష కేంద్రం సీఎస్ బలరాంను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో మాస్ కాపీంగ్ కాకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలకు 190 మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ బలరాం తెలిపారు.

**మోత్కూరు :** మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో గురువారం ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. 375 మంది విద్యార్థులకు 9 మంది గైర్హాజర్ కాగా 366 మంది పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా స్క్వాడ్ బృందం అధికారులు హరిప్రసాద్, జయపాల్‌రెడ్డి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని చీఫ్ సూపరింటెండెంట్ గుగ్గిల్ల పరశురాములు తెలిపారు.

**వలిగొండ :** మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మండలంలోని లోతుకుంట మోడల్ కళాశాలలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 312 మంది విద్యార్థులకు 309 మంది విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్ తెలిపారు.

## స్వేచ్ఛ, సమానత్వం కోసం ఉద్యమించాలి


మాట్లాడుతున్న భట్టుపల్లి అనురాధ

**భూదాన్‌పోచంపల్లి :** స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో మహిళలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, హింస పెరిగిపోయాయన్నారు. మహిళల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల లావణ్య, జిల్లా కమిటీసభ్యురాలు అందెల జ్యోతి, బందారపు నిర్మల, లక్ష్మి, విజయ, రాములమ్మ, జయమ్మ, సమంత, కొంతం నిర్మల, మంజుల, బాలమణి పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**అడ్డగూడూరు :** మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయలు వెంటేశ్వర్లు, బోనాల రమేష్ , నరసింహారావు, మమత , రేణుక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**రామన్నపేట :** పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న కలెక్టరేట్ కెదుట నిర్వహించే మహాధర్నా కరపత్రాన్ని గురువారం స్థానిక రైతు సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఒక్కో రైతుకు ఆరుకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మదర్ డెయిరీ యాజమాన్యం ఆస్తులను అమ్మి అప్పులు చెల్లించాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్గూరి అంజయ్య, గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, పులి భిక్షం, బల్గూరి అంజయ్య, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, బండ జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, లెనిన్, భిక్షం, కొంగరి నరసింహ, గోగు లింగస్వామి, శేఖర్, సత్యం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డు తరలించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**బీబీనగర్:** మండల కేంద్రంలోని డంపింగ్ యార్డును తరలించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ నివాస గృహాలకు దగ్గరగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎయిమ్స్ వ్యర్థాలను సైతం డంపింగ్‌యార్డులో వేస్తుండడంతో దుర్గంధపు వాసన వస్తుండడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. డంపింగ్ యార్డును తరలించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మహేష్, పరంకుశం, కుతుబుద్దీన్, ఈశ్వర్, అశోక్‌చారి పాల్గొన్నారు.

## డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలి

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని సర్వీస్‌రోడ్ల వెంట చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని పలువురు బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్య, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, కడారి అయిలయ్య, సప్పిడి లింగారెడ్డి, వనం ధనుంయ్య, బాతరాజు గణేష్, లింగస్వామి, శ్రీధర్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న గుండాల మల్లేష్

**అడ్డగూడూరు :** ప్రభుత్వం గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండాల మల్లేష్, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం ఆ సంఘం మండల అధ్యక్షుడు లింగాల రామస్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గౌడ సంఘం సంఘం సభ్యులకే మద్యం దుకాణాల్లో 25శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు. జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుగా మార్చాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను తక్షణమే చెల్లించాలన్నారు. పెద్దత్తున హజరై విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చిత్తులూరి కృష్ణమూర్తి, గౌడ లింగస్వామి, పూజారి సైదులు, చిత్తలూరి అనంతుల దేవాంజీ గౌడ్, వేముల సైదులు, వెంకన్న, సైదులు, సత్తయ్య, యాదయ్య, సాయిల్, రాందాస్ పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం


మాట్లాడుతున్న పల్లె మధుకృష్ణ

**చౌటుప్పల్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో ప్రభుత్వం విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో జరిగిన డీవైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో రకాల హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. వెంటనే జాబ్ క్యాలండర్ ప్రకటించాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు సుర్జీత్, నరేష్, శ్రీకాంత్, కుమారస్వామి, మనోజ్, శ్రావణ్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వెంట మంటలు

**భువనగిరిటౌన్:** భువనగిరి శివారులోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ ఐటీఐ ఎదురుగా రామచంద్రపురం వెళ్లే మార్గంలో మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగలు వ్యాపించాయి. మొక్కలు, చెట్లు కాలిపోయాయి. ఆకతాయిలు నిప్పు పెట్టి ఉండొచ్చని వాహనదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.